విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

పండగ వస్తోంది... జీతాలివ్వండి మహాప్రభో !

విశాలాంధ్ర - కాకినాడ : ఉద్యోగస్తులు అందరూ పండగ వస్తోంది... జీతాలివ్వండి మహాప్రభో అంటున్నారని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) అన్నారు. తాళ్ళరేవు మండలం పి మల్లవరం బాబి స్వగృహంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రన్న హయాంలో దసరా, దీపావళి, రంజాన్ వంటి ప్రముఖ పండుగలకు వారం ముందే జీతాలందుకున్న రోజుల నుంచి. జగనన్న పండగొస్తుంది మా జీతాలన్నా..మమ్మల్ని కరుణించన్న అనే రోజులు వచ్చాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల పరిస్థితి మింగలేక..కక్కలేక..అన్నట్టు తయారైందని అన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిదీ

విశాలాంధ్ర - జగ్గంపేట : భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని వైసిపి నేత, జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ కార్య దర్శి ఒమ్మి రఘురామ్ అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని గురు వారం జిల్లా నెహ్రూ యువకేంద్రం, మణికర్ణిక యువజన సంఘం, పెద్దాపురం బ్లాక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుతగా జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వసంత్ కుమార్ అధ్యక్షతన సభను నిర్వహించి, మండలంలో 16 పంచాయతీల నుండి సేకరించిన అమృత కలశాలతో ర్యాలీ నిర్వహించారు. మా తరం, ఈ తరం, వందేమాతరం, భారత్ మాతాకీ జై అనే నినాదాలతో ప్రదర్శన చేసి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘురామ్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను మనం అందరం గుర్తుంచుకుని, వారికి నివాళులు అర్పించాలన్నారు. నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధి గున్నాబత్తుల అనూష మాట్లాడుతూ పెద్దాపురం డివిజన్‌లో నెహ్రూ యువకేంద్రం అధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చెరుకూరి జయరాజు, టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఇందుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం మండలం ఇందుపల్లి పంచాయతీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురు వారం జరిగింది. సర్పంచి చొల్లంగి శివాలినీ అప్పాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలను డిఎంహెచ్వో దొర పరిశీలించారు. రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొంతు గోవిందశెట్టి, గుత్తుల చిరంజీవి, చొల్లంగి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శ్రీ కోట సత్తెమ్మ ఆలయం

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో వేంచేసియున్న శ్రీ కోట సత్తెమ్మ ఆలయంలో దేవీ నవరాత్రుల మహోత్సవాలు ఐదో రోజు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలకు సెలవు రోజు కావడంతో పాటు మాలధారణ భక్తులు అత్యధికంగా రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల దర్శనార్థమై అమ్మవారికి విశేష స్వర్ణాభరణాలతో ప్రత్యేక పూలను అలంకరించారు. భక్తుల ద్వారా 1,60,210రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి బళ్ల నీలకంఠం తెలిపారు. అమ్మవారికి సహస్రనామ కుంకుమ పూజలు నిర్వహించి చండీ పారాయణం చేశారు. సాయంత్రం హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, ఫ్యామిలీ మెంబర్ ఆలయ చైర్మన్ దేవులపల్లి రవిశంకర్, ధర్మకర్తల మండలి సభ్యులు గాజుల రంగారావు, అయినీది వెంకటకృష్ణ ,మిద్దె శ్రీను, రేలంగి మారుతిరావు, బోనేపల్లి ఉమాదేవి,వద్ది రెడ్డి మహాలక్ష్మి,ప్రధాన అర్చకులు శివకోడి అప్పారావుశర్మ తదితరులు పాల్గొన్నారు.

గాడ్ లవ్స్ ఫౌండేషన్ సంస్థ ఏర్పాటు

విశాలాంధ్ర - తాళ్లపూడి : మదర్ తెరిస్సా ఆదర్శం తో పేద ప్రజలకు సేవ చేయాలన్న దృక్పథంతో గాడ్ లవ్స్ ఫౌండేషన్ పేరుతో సంస్థను ఏర్పాటు చేయటం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే, జనసేన కొవ్వూరు నియోజక వర్గ నాయకులు టి.వి.రామారావు పేర్కొన్నారు. గజ్జరం గ్రామంలో గాడ్ లవ్స్ ఫౌండేషన్ పేరుతో నూతన సేవ సంస్థను పూలపల్లి బాలకృష్ణ నూతనంగా స్థాపించారు. బాలకృష్ణ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామారావు తమ పార్టీ అధినేత ఎంతో సేవాభావం గల వ్యక్తి అని ఎంతో మంది పేద వారికి అండగా నిలబడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పది వేల రూపాయలు ఫౌండషన్‌కు అందచేస్తున్నట్లు రామారావు ప్రకటించారు. ఆయన సంస్థ లోగోను ఆవిష్కరించారు. పేదవారికి సేవలు చేయటంలో భాగంగా సంస్థ స్థాపించిన మొదటి రోజునే 30 మంది వృద్ధులకు బాలకృష్ణ చీరలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథి టి.వి.రామారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజేత స్కూల్ ప్రధానోపాధ్యాయులు జొన్నకూటి ప్రమోద్, నందన ఫౌండేషన్ సభ్యులు రవి తదితరులు పాల్గొన్నారు.

గజ్జరంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - తాళ్ళపూడి: జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజలకు ఎంతో మేలని, మేలైన వైద్య సేవలు ఇంటి ముంగిటకే తెస్తున్న ఘనత ముఖ్యమంత్రి దేనని తాళ్ళపూడి ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ హాజరుకాగా గ్రామ సర్పంచ్ గండి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. జగనన్న సురక్ష ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతుందని, 220 మందికి పైగా వైద్య సేవలు పొందారని సర్పంచ్ రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ఎంపీడీఓ రమణ, పంచాయతీ కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్, వైద్య సిబ్బంది తో పాటు వైకాపా నాయకులు ఎంపీటీసీ గుంటి చిన్నబ్బాయి, గన్నిన రత్నజి, వల్లభని శ్రీహరి, కాకర్ల చంద్ర శేఖర్, గర్రె శ్రీను, కాకర్ల సుబ్బారావు, అనిశెట్టి సూర్యచంద్రం, కొప్పక గోపి, మార్లపూడి అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులను హడలెత్తిస్తున్న ఎండుతెగులు, పచ్చ పురుగు

విశాలాంధ్ర - సీతానగరం: ఎండుతెగులు, పచ్చ పురుగు రైతులను హడలెత్తిస్తున్నాయి. మండలంలో సుమారు 14వేల ఎకరాల్లో వరి పంట ఖరీఫ్ లో రైతులు సాగుచేస్తున్నారు. ఈ సంవత్సరం వాతావరణంలో వచ్చిన అనుకోని మార్పులతో వరిలో సాంబా రకానికి ఎక్కువగా ఎండు తెగులు, పచ్చ పురుగు ఆశించి పంటను నాశనం చేస్తున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో రైతు సుమారు ఒక ఎకరాకు 5 నుండి పది వేల రూపాయల క్రిమి సంహారక మందులు పిచికారి చేస్తున్నప్పటికీ ప్రయోజనం కనపడడం లేదని రైతులు వాపోతున్నారు. రైతులకు అధిక నష్టం కలగకుండా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు ఎందు తెగులు నివారణకు తీసుకోవాల్సిన సూచనలు, సలహాలు అందించాలని రైతులు కోరుతున్నారు.

బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కాకినాడ : బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల ప్రజలు ఆర్థికపరమైన ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారని కాకినాడ ఎంపీ వంగా గీత పేర్కొన్నారు.

గురువారం షాపులున్న రజక, నాయి బ్రాహ్మణ, దర్జీలకు బటన్ నొక్కి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ప్రారంభించారు. కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి జగనన్న చేదోడు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమా నికి కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి కార్యక్రమం పూరైన అనంతరం. ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, తదితరులు లబ్ధిదారులకు మెగా చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ జగనన్న చేదోడు పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మూడు విడతల్లో సుమారుగా 12,434 మంది లబ్ధిదారులకు రూ.37.29 కోట్లు మేర ఆర్థిక సహాయం పొందినట్లు ఎంపీ వివరించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జగనన్న చేదోడు పథకం కింద మూడో విడతలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాకినాడ జిల్లాలో 12,534 మంది దర్జీలు, నాయిబ్రాహ్మణులు, రజకులకు రూ.10 వేలు చొప్పున మొత్తం రూ. 12.53 కోట్ల మేర రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఖాతాల్లో జమచేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి బిసి కార్పొరేషన్ ఈడీ, పెద్దాపురం డీఎల్డీవో కెవిఎస్ ప్రసాద్‌రావు, కాకినాడ డీఎల్డీవో పి.నారాయణమూర్తి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కాలుష్యరహితంగా ఎలక్ట్రిక్ బైక్‌లు

విశాలాంధ్ర - కాకినాడ : కాలుష్య రహితమైన ఎలక్ట్రిక్ బైక్‌లను వినియోగించడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందవచ్చునని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు పేర్కొన్నారు. సాంప్రదాయేతర ఇంధన వనరుల సంస్థ (నెడ్ క్యాప్) ఆధ్వర్యంలో స్థానిక స్మార్ట్ సిటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ప్రదర్శనను కమిషనర్ సందర్శించారు. బైక్‌ల పనితీరు, ప్రయోజనాలను నెడ్‌క్యాప్ జిల్లా మేనేజర్ సత్యనారాయణ కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బైక్‌ల వినియోగం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రూ.1,33,000 నుంచి 1,85,000 వరకు వివిధ మోడల్స్, కంపెనీలలో బైక్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. సుమారు మూడు గంటల పాటు పూర్తిగా చార్జింగ్ పెడితే 100 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు నన్నారు. నెడ్ క్యాప్ అధికారుల సమాచారం ప్రకారం ఆ చార్జింగ్‌కు రూ.40 మాత్రమే ఖర్చు అవుతుంద న్నారు. అదే 100 కిలోమీటర్లను పెట్రోల్ పై వినియోగించాలంటే 200కు పైబడి ఖర్చు అవుతుందన్నారు. ఆసక్తి కలిగిన నగరపాలక సంస్థ ఉద్యోగులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నెడ్ కాప్ జిల్లా మేనేజర్ సత్యనారాయణ, నగరపాలక సంస్థ ఎలక్ట్రికల్ ఏఈ సాంబశివరావు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

కోర్టులో రెండవ వెల్ఫేర్ స్టాంప్ విధానం రద్దు చేయాలి

విశాలాంధ్ర - అమలాపురం : కోర్టులలో వివిధ కేసులు నిమిత్తం పిటీషన్లు వేసే రెండవ వెల్ఫేర్ స్టాంప్ అతికించే విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని 14 బార్ అసోసి యేషన్లు సమావేశం డిమాండ్ గురువారం చేసింది. త్వరలో విజయవాడలో బార్ కౌన్సిల్ మీటింగ్‌లో ఈ సమస్యపై తుది నిర్ణయం తీసుకుంటున్నట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినిపే రాధాకృష్ణ, కుడిపూడి త్రినాధరావు, డివిఎస్ బాబి, మట్టపర్తి మురళీకృష్ణ, మాకిరెడ్డి ఆదినారా యణ, యార్లగడ్డ రవీంద్ర, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదపుటంచున బస్సు ప్రయాణం

విశాలాంధ్ర - సామర్లకోట : నిత్యం రద్దీగా ఉండే సామర్లకోట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో కాకినాడకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణికులు తదితర కాలేజీలకు సంబంధించిన విద్యార్థులు బస్సు ఫుట్‌పాత్‌పై వేలా డుతూ ప్రమాదపు టంచులలో ప్రయాణం చేస్తున్నారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు దూర ప్రాంతాల నుండి కాకినాడకు వెళ్లేందుకు బస్సులలోను రైళ్లలోనూ సామర్లకోట జంక్షన్‌కు చేరుకుంటారు. వీరందరూ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, తదితర కాలేజీల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులు, ఆఫీసు పని వేళలు విద్యార్థుల కాలేజీ పని వేళలు ఒకే సమయం కావడంతో ఫుల్ రద్దీగా సామర్లకోట బస్టాండ్ ఉంటుంది. కాకినాడకు వెళ్లేందుకు ఆ సమయంలో ఎన్ని బస్సులు ఉన్నా ఈ విధంగా ప్రమాదపు అంచున బస్సుల్లో వేలబడుతూ నిత్యం ప్రయాణం కొనసాగి స్తూనే ఉన్నారు. దీనిపై ఆర్టీసీ అధికారులు స్పందించి ఆ సమయంలో మరిన్ని బస్సులను నడిపేందుకు ప్రయత్నం చేయాలని పలువురు కోరుతున్నారు.

మండల ప్రజలకు పోలీసుల హెచ్చరిక

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండల ప్రజలు గ్రామాలలో కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉండ్రాజవరం పోలీస్ అధికారులు హెచ్చరించారు. ఈ విషయమై మండలంలోని గ్రామ గ్రామాన మైకులలో హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కొత్త వ్యక్తులు బండిలో పెట్రోల్ అయిపోయిందంటూ సహాయం అడగడం, ప్రమాదవశాత్తు కింద పడిపోయినట్టు నటించడం, వారి జేబులోనుండి సెల్ ఫోన్ పడిపోయినట్లు నటించడం, వంటి కొత్త పద్ధతులలో దొంగతనాలు, దోపిడీలకు పాల్పడుతున్నారన్నారు. సహాయం చేసేందుకు వెళుతున్న వారి వద్ద ఉన్న సెల్ ఫోన్లు, విలువైన బంగారపు వస్తువులు దోచుకుని పారిపోతున్నారన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిందిగా ఉండ్రాజవరం పోలీసులు కోరారు.

21న మినీ జాబ్ మేళా

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ : తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో అక్టోబర్ 21 వ తేదీ శనివారం ఉదయం 9.30 నుండి జిల్లా ఉపాధి కార్యాలయం, షెల్టన్ హెూటల్ సమీపంలో, పెట్రోల్ పంప్ వెనుక, తాడితోట, రాజమహేంద్రవరం, నందు మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరిచంద్ర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, మెడ్ ప్లస్ ఫార్మసీ వంటి కంపెనీలు హాజరవుతున్నాయని తెలియజేసారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులకు వారి విద్యార్హతను బట్టి సుమారు వారి జీతం రూ.9,500 నుంచి రూ.25,000 వరకు ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలు కొరకు 8247437773, 8328486787 నెంబర్ సంప్రదించగలరు.

కాల్దారిలో జగనన్న ఆరోగ్య సురక్ష సేవలు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని కాల్దారిలో గురు వారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 516 మంది వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు పరీక్షలు చేయించుకున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైసిపి మండల సచివాలయ కన్వీనర్ కఠారి సిద్ధార్థ రాజు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు విలువైన సేవలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పేద ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి కనబరుస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి నందిగం భాస్కర రామయ్య, వైస్ ఎంపీపీ చెట్టే నవీన్, సర్పంచ్ చీపుళ్ళ కుమారి తదితరులు పాల్గొన్నారు.

జగన్ అజ్ఞానంతో విద్యా వ్యవస్థ అధ్వానం

విశాలాంధ్ర - కాకినాడ : ప్రభుత్వ ఉపాధ్యాయలకు జీతాలు సక్రమంగా ఇవ్వలేని వైసిపి ప్రభుత్వం సీఎం జగన్ అర్ధ జ్ఞానంతో వేల కోట్ల రూపాయలు దుర్వి నియోగం చేయటానికి స్విట్జర్లాండ్ సంస్థతో ఒప్పదం చేసుకోవ టం ప్రజాధనం దుర్వినియోగం చేయటానికేనని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షులు నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం కాకినాడలోని స్థానిక హెలికాన్ టైమ్స్ మనోహర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, కాకినాడ సిటీ ఇన్‌చార్జి ముత్తా శశిధర్ ఇతర నాయకులతో కలిసి పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ భారతీయ చట్టాలకు అమోద యోగ్యం కాని స్విట్జర్లాండుకు చెందిన ఐబి సంస్థతో రాష్ట్రంలో పాఠశాలలలో విద్యావిధానానికి ఒప్పందం చేసుకోవటం వెనుక చాలా పెద్ద స్కాం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న దాదాపు నలభై వేల పై చిలుకు పాఠశాలల్లో ఐబి విద్యా విధానానికి వేల కోట్ల రూపాయలు చెల్లించటానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవటం క్విడ్ ప్రోకోగా కనిపిస్తున్నదని అన్నారు. ఈ సమా వేశంలో కాకినాడ పార్టీ నగర అధ్యక్షుడు తోట సుధీర్, నాయకులు పాఠంశెట్టి సూర్యచంద్ర, వరుపుల తమ్మయ్య బాబు, అత్తి సత్యనారా యణ, పితాని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏఎఫ్‌డిటి విద్యాసంస్థలను పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయాలి

విశాలాంధ్ర - రాజోలు : మలికిపురం ఏఎఫ్‌డిటి విద్యా సంస్థలను పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎఎఫ్‌డిటి విద్యాసంస్థల పరిరక్షణ సమితి నాయకులు దేవ రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేసారు. ఈ మేరకు గురువారం మలికిపురంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ దాతల సహకారంతో 1948వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన ఏఎఫ్‌డిటి విద్యాసంస్థలను ఇటీవల ప్రభుత్వంలో విలీనం చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ విద్యా సంస్థలకు ఏ విధమైన సంబంధంలేని కొంతమంది స్వార్థపర శక్తులు హైకోర్టుకు వెళ్లి స్టేటస్కో తెచ్చారన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు అతి తక్కువ ఫీజులతో చదవాలనే దాతల ఆశయాలను నీరుగార్చడానికి జరుగుతున్న ప్రయత్నాలకు నిరసనగా ర్యాలీ నిర్వహించామన్నారు. విద్యాశాఖ, ఆర్‌జెడి అవినీతి, నిర్లక్ష్యంతో ఈ కాలేజీని ప్రభుత్వంలో పూర్తిగా విలీనం కాకుండా అడ్డుపడుతున్నారని, ఏఎఫ్‌డిటి విద్యాసంస్థలను పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఆర్జెడి డౌన్ డౌన్, న్యాయం జరిగే వరకూ పోరాడుతాం, విద్యార్థుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి త్వరిత గతిన ప్రభుత్వంలో పూర్తిగా విలీనం కావడానికి చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో దశల వారి దీర్ఘకాలిక ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వంలో విలీనానికి అడ్డంకిగా ఉన్న జీవో నెంబర్ 22ను రద్దుచేసి, ప్రభుత్వములో విలీనం చేస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 12 ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిగ్రీ కళాశాలకు విచ్చేసిన రాజోలు శాసనసభ్యులు రాపాక వరప్రసాద రావుకి కూడా తమ గోడును విద్యార్థులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి గణేష్, తాడి రవీంద్ర, తాడి సహదేవ్, నేతల నాని, నక్క సంజయ్, టి నవీన్, జె ఉదయ్ కిరణ్, విద్యార్థి సంఘ నాయకులు కే రోహిత్, బి ప్రసాద్, కే సుమంత్, ఏ చందు, జి జాన్ వెస్లీ, జి శివ, ఎం సుభాష్, కే సాయి, ఆర్ హిమచందు, ఎల్ పవన్, ఐ మణికంఠ, భారతి, వై ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

పొలంలో నుండి దారి వేయడం అన్యాయం

విశాలాంధ్ర - శంఖవరం : కష్టాన్ని నమ్ముకుని ఎంతోకాలంగా భూమిని సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్న తమ భూములను అన్యా యంగా ఆక్రమించుకుంటే ఊరుకునేది లేదని ప్రైవేట్ ఫ్యాక్టరీ ఆటలు మా వద్ద సాగవని అక్రమంగా నిర్మించిన రహదారికి అడ్డంగా కంచె వేసి రైతులు తమ కుటుంబ సభ్యులతో సహా నిరసనకు దిగారు. మండలంలోని వజ్ర కూటం గ్రామ పరిధిలో 123 సర్వే నెంబర్‌లో ఎంతోకాలంగా సాగు చేసుకుంటున్న రైతులు భూములను కార్పొరేట్ సంస్థకు చెందిన వ్యక్తులు రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా రైతుల పొలంలో నుండి సుమారు 20 అడుగుల రహదారిని ఏర్పాటు చేయ డంతో ఆగ్రహానికి గురైన రైతులు బుధవారం మండల తహసిల్దార్ కి ఫిర్యాదు చేయడం అందరికీ తెలిసిన విషయమే. అంతటితో ఆ రైతులు ఆగకుండా తమ అనుమతి లేకుండా తమ పొలంలో రహదారిని వేయ డం చాలా అన్యాయ మని చిన్న పుంత దారిని ఇరవై అడుగుల రహదారిగా మార్చడం కార్పొరేట్ సంస్థ దారుణమైన చర్యని పూర్తిగా ఖండిస్తూ తమ భూములో రహదారిని వేయడానికి వీలు లేదని సిమెంట్ స్తంభాలు గోతులు తీసి పాతిపెట్టి కంచితో రహదారికి అడ్డుకట్ట నిర్మించారు. మాకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు.

ప్రకటన

నా క్లయింటు అయిన డి.అగ్రాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ రాజమంత్రి వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారము యావన్మందికి తెలియచేయున దేమనగా తూర్పు గోదావరి జిల్లా, రాజమంద్రి, భాస్కర్ నగర్ డోరునెం.69-2-3/1 కాపురస్తులు మహమద్ లేటు రఫీ గారి కుమార్తె గుండవరపు సాయి కుమార్ గారి భార్య మహమద్ మూర్జహాన్ భేగం నా క్లయింటు దగ్గరకు వచ్చి వారి ఆస్తి అనగా రాజమంద్రి ఏరియాలోని సర్వేనెం.115 లోని లే అవుట్ ప్లాన్ దాఖలా ప్లాట్ నెం.29లోని పార్ట్ చ.గ. 150లు లో పడమర దిశ చ.గ.84.72 లు స్థలము అందులోని డోరు నెం.69-2-3/1 ఇంటిని మా క్లయింటు బ్యాంక్‌లో తనఖా పెట్టి రుణము కోరుతూ, అటులో ఈ ఆస్తి రాజమంద్రి కాపురస్తులు అయిన పట్టెకల కన్నబాబు గారిదని వారు ది.7-12-2000న వ్రాయబడి డాక్యుమెంట్ నెం.5826/2000 గా రాజమంద్రి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసులో నమోదు అయిన క్రియ దస్తావేజు ద్వారా యనుమర్తి ప్రసాదు గారి వద్ద క్రియము పొంది దర్శిలా వారు 1-7-2023న రాజమంద్రి ఇన్నీసుపేట కాపురస్తులు మాకిరెడ్డి కృష్ణ కుమారి గారికి విక్రయించారనీ, దర్శిలా సదరు మాకిరెడ్డి కృష్ణ కుమారి గారు తన తండ్రి అయిన మహ్మద్ రఫీ గారికి ది.20-8-2004న వ్రాయబడిన క్రియ దస్తావేజు ద్వారా విక్రయించారనీ దర్శిలా తన తండ్రి రఫీ గారు మరణించిన తరువాత తన తల్లి మహమద్ అహమద్ ఉన్నీసా వారి యొక్క సగము వాటా ఆస్తిని ది.16-8-2023న వ్రాయబడి డాక్యుమెంట్ నెం.9232/2023గా రాజమంద్రి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నమోదు అయిన హక్కు విడుదల దస్తావేజు ద్వారా తనకు దఖలు పరచిన, దర్శిలా తాను మొత్తము ఆస్తి అయిన 84.72లు స్థలము అందులోని డోరునెం.69-2-3/1 ఇంటికి తనకు సర్వ హక్కులు కలిగాయని తెలియచేస్తూ, పైన పేర్కొన్న అనగా ది.7-12-2000న వ్రాయబడి డాక్యుమెంట్ నెం.5826/2000గా రాజమంద్రి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసులో నమోదు అయిన ఒరిజినల్ క్రియ దస్తావేజు తన దగ్గర ది.18-8-2023 న పోయిందనీ, ఎంత వెతికినను దొరకలేదనీ అందువలన దాన్ని గురించి పోలీసు కంప్లయింట్ కూడా ఇవ్వానీ తెలియచేస్తూ దానికి సంబంధించిన పబ్లిక్ నకలు దాఖలు చేసినారు. అందువలన సదరు ది.7-12-2000న వ్రాయబడి డాక్యుమెంట్ నెం.5826/2000గా రాజమంద్రి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసులో నమోదు అయిన ఒరిజినల్ క్రియ దస్తావేజు ఎవరి దగ్గరైనా ఉన్ననూ, వారికి సదరు దస్తావేజు మీద హక్కులున్ననూ, ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి ఒక వారము లోగా పై బ్యాంకు వారికి కానీ, క్రింద పేర్కొన్న లాయరు గారికి గాని వ్రాతపూర్వకమైన ఆధారములతో వారి అభ్యంతరములు తెలియచేయవలెను. లేనిచో ఎవరికీ ఎటువంటి అభ్యంతరములూ లేవనీ, బావించి పైన పేర్కొన్న మహమద్ మూర్జహాన్ భేగం గారికి నా క్లయింటు బ్యాంక్ వారిచే రుణము మంజూరు చేయబడును. దర్శిలా వచ్చిన అభ్యంతరములు నా క్లయింటును బైండ్ చేయవని తెలియచేయడమైనది.

పి.సూర్యనారాయణ మూర్తి
బ్యాంకు తరపు లాయరు
సెల్: 9885665808
రాజమంద్రి
తేది.19-10-2023

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు నాణ్యమైన వైద్యం

విశాలాంధ్ర- కొవ్వూరు : దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా 'జగనన్న ఆరోగ్య సురక్ష' తో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని రాష్ట్ర హెూంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గం లోని చాగల్లు మండలంలోని చాగల్లు-5 సచివాలయ పరిధిలో మీనానగరం, కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామాల్లో గురువారం ఆరోగ్య సురక్ష క్యాంపులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్షలో పేదలకు ఉచితంగా అందిస్తున్న వైద్య ఆరోగ్య సేవలను హెూంమంత్రి వివరించారు. క్యాంపుల వద్ద ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రారంభించి.. స్టాల్స్‌ను పరిశీలించారు. ఐసిడిఎస్ అంగన్వాడి ద్వారా గర్భిణీ, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం వంటకాలను పరిశీలించి.. స్థానికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో పాటు చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్ వైద్య నిపుణులు, ఇతర వ్యాధులకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

కేరర్స్ సహనం అభినందనీయం

విశాలాంధ్ర - కాకినాడ : కేర్ టేకర్స్‌గా సేవలను అందించే వారి సేవలు ఎనలేనివని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ పేర్కొన్నారు. ఉమా మనో వికాస కేంద్రం, జేఎన్టియూ కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కేరర్స్ డే-2023ను పురస్కరించుకుని జేఎన్టియూ కాకినాడ ఆడిటోరియంలో నిర్వహిం చిన కేర్ టేకర్స్‌గా సేవలను అందించే వారిని ప్రత్యేకంగా గుర్తించే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మానసిక, శారీరక వైకల్యంతో వున్న వారి పట్ల కేరర్స్ పూర్తి సహనంతో చూపే ఆదరణ కొనియాడదగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ కాకినాడ వైస్ ఛాన్సలర్ ప్రసాద రాజు, ఉమా మనోవికాస కేంద్ర ప్రతినిధులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, కేర్ టేకర్స్ హాజరయ్యారు.

నివాసయోగ్యంగా లేని జగనన్న ఇళ్ల స్థలాలు

విశాలాంధ్ర - గోపాలపురం: గోపాలపురంలో వడ్లవాని చెరువు వద్ద ఇచ్చిన జగనన్న ఇళ్ల స్థలాలు నివాస యోగ్యంగా లేవని గ్రామస్థులు, లబ్దిదారులు జిల్లా కలెక్టర్ కే మాధవీలతకు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు గనులు, భూగర్భ శాఖ సాంకేతిక నిపుణులు విగ్నేష్ తన బృందంతో కలిసి ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. సర్వే నంబర్ 126/1ఎ 5 ఎకరాల 50సెంట్లులో 2020వ సంవత్సరంలో 189 మంది లబ్దదారులకు పట్టాలు ఇచ్చిన సంగతి విధితమే. అప్పటి నుంచి ఈ స్థలం నివాస యోగ్యానికి అనుకూలంగా లేదని ఇల్లు నిర్మించుకోవడానికి రాతి ప్రదేశం కావడంతో అనుకూలంగా ఉండదని స్థానిక ప్రజాప్రతినిధి ఒకరు, లబ్దిదారుల ఆలోచన మేరకు పట్టుబట్టడంతో ఫలితం లభించకపోయినప్పటికీ ఆ ప్రతి ప్రజాప్రతినితో పాటు మరికొందరు ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే తలారి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లాగా ఎమ్మెల్యే చొరవతో స్థానిక తహసిల్దార్ అభ్యర్థన మేరకు బుధవారం మైన్స్ శాఖ సాంకేతిక నిపుణుల బృందం పరిశీలించి నివాసయోగ్యంగా లేదని అందరి అభిప్రాయాలను సేకరించి నివేదికను ఉన్నతధికారులను పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. డీ టీ. కృష్ణ, హెూసింగ్ ఏఈ శ్రీనివాసరావు, సర్వే బృందం రవి, ప్రజా ప్రతినిధులు కూసం రామ్మోహన్‌రెడ్డి, ఏస్కె వలి, దాసరి కుటుంబరావు, కప్పల వరలక్ష్మీ, గెల్లా శ్రీను, వింజమూరి సుబ్బారావు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-దేవరపల్లి : పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు స్పష్టం చేశారు. దేవరపల్లి మండలం యాదవోలులో గురువారంనాడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ సున్నం నాగ వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల నుండి వైసీపీ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ప్రజలకు వైద్య, ఆరోగ్యం విద్య అందించాలన్న ఉద్దేశంతో ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం 88 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని అన్నారు. రోగులకు ఉచితంగా మందులు అంద జేశారు. అంతకుముందు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే తలారి పరిశీలించారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం 33/11కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ కె. రవికుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు వినియోగదారులు గమనించి అధికారులకు సహకరించాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - అయినవిల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ప్రజలు అహగహనతో సద్వినియోగం చేసుకుంటున్నారని అయినవిల్లి జడ్పీటీసీ గన్నవరపు శ్రీనువాసరావు అన్నారు. గురువారం మండలంలోని చింతనలంకలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్యా శిబిరాన్ని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, జడ్పీటీసీ గన్నవరపు సందర్శించారు. స్థానిక సర్పంచ్ చింతలపూడి వెంకటరత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్లు మంగాదేవి, సునీల్, దేవస్థానం చైర్మన్ గుత్తుల నాగబాబు, మాగం సర్పంచ్ కాశి వీర వెంకట సత్యనారాయణ, వైసీపీ నాయకులు టైటస్, కమిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ భవనం ప్రారంభం

విశాలాంధ్ర - రావులపాలెం : ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామంలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థల దాతలు సంబూరి జగ్గరాజు, సంబూరి వెంకట రాజు గార్ల వారసులను చిర్ల జగ్గిరెడ్డి దుశ్శాలువాలతో సత్కరించారు.

జర్నలిస్టుల సమస్యలపై ఐక్య పోరాటం

విశాలాంధ్ర-ఉండి: జిల్లాలోని చిన్న పత్రికల జర్నలిస్టులకు అన్ని రాయి రాయితీలతో కూడిన అక్రిడేషన్లు మంజూరు చేసేంతవరకు ఐక్యంగా పోరాడుదామని ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరప్ప సాంబశివ నాయుడు పిలుపునిచ్చారు. ఏపీ ఈఆర్‌యు భీమవరం జిల్లా అధ్యక్షులు తాడి వెంకటరమణ అధ్యక్షతన భీమవరం చంద్రిక ఫంక్షన్ హాల్ లో గురువారం ఏపీ ఈ ఆర్ యు జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఈ ఆర్ యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చొప్పవరపు సాంబశివనాయుడు, పి సాయికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకై ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈ ఆర్ యు ఏ రాధాకృష్ణ , ఏపీ ఈ ఆర్ యు కోశాధికారి కోటేశ్వరరావు, హుమాయున్, మురళీకృష్ణ, బుచ్చిబాబు, కుప్పిశెట్టి వెంకట సుబ్రహ్మణ్యం, కడలి సాయిబాబు, కేసిరెడ్డి మాణిక్య తేజ రావు, గెద్దా అప్పారావు, కేశవ, ఎడిటర్సు రిపోర్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

బీడు వారుతున్న వరి చేలను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పోడూరు: మండలం లోని శివారు గ్రామమైన వద్దిపర్రులో సాగు నీరు అందక బీడు పడుతున్న వరి చేలను గురువారం పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన సాగునీరు అందక రైతులు కౌలు రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులని పూర్తిగా చిన్నచూపు చూస్తున్నదన్నారు. వంటకాలవల్లోని పూడికలను తీయకపోవడం, కాలవల నుంచి నీరు ప్రవహించక పొలాలకు నీరు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు.వేల క్యూసెక్కులను వృధాగా గోదావరి నదిలోకి కలుపుతూ పొలాలకు చుక్కనీరు అందకుండా చేస్తున్న ఈ ప్రభుత్వం రైతులను పూర్తిస్థాయిలో దగా చేస్తుందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ దాళ్వా సాగు రైతులు నష్టపోక తప్పదని ఎమ్మెల్యే రామానాయుడు పేర్కొన్నారు.

రూ.27 లక్షల ప్రభుత్వ నిధులతో ఆసుపత్రి అభివృద్ధి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: స్థానిక ఏరియా ఆసుపత్రి గత రెండేళ్ల కాలం లో ప్రతిష్టాత్మకమైన నాలుగు సర్టిఫికెట్లు సాధించిందని స్థానిక ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు రాపోలు భావన ఋషి తెలిపారు.గురువారం ఆసుపత్రి సొసైటీ సమావేశం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబీ కమల అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా భావన ఋషి మాట్లాడుతూరోగులకు ఉత్తమ సేవలందించిన్నందుకు ఆసుపత్రి గుర్తింపు పొందినట్లు ఇటీవల ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆసుపత్రి కి అవసరమైన అభివృద్ధి,అవసరాలను వివరించగా ఆయన స్పందించి ఏపి ఎంఐడీసీ ద్వారా అభివృద్ధి పనుల నిమిత్తం రూ.27 లక్షలు కేటాయించినట్టు ఆయన తెలిపారు.ఈ నిధులతో ఆసుపత్రికి రంగులు,మెయిన్ గెట్ వద్ద క్యాటిల్ రైలింగ్, వాటర్ ట్యాంకులు ఇతర సౌకర్యాలను కాంట్రాక్టర్ల ద్వారా కల్పించామని తెలిపారు.కలెక్టర్ నిధులు రూ.2 లక్షలతో మరికొన్ని సదుపాయాలు కల్పిచామని తెలిపారు.సర్టిఫికెట్ గురించి వివరిస్తూ ఆసుపత్రి పరిశుభ్రంగా ఉండటం,నేషనల్ క్వాలిటీ ఎష్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికెట్, కాయ కల్ప సర్టిఫికేట్, పుట్టిన పిల్లలకు అందించిన సేవలు గురించి ముస్కాన్ సర్టిఫికేట్, లేబర్ రూమ్ సర్వీస్ క్వాలిటీ సర్టిఫికెట్ తదితర విభాగాల్లో బహుమతులు వచ్చాయని ఋషి తెలిపారు. ఆసుపత్రికి సెప్టెంబర్ లో అవుట్ పేషెంట్లు 8759 కాగా ఇన్ పేషేంట్లు 1763,కాన్పులు 122 జరిగినట్టు తెలిపారు. ప్రతివారికీ ఆసుపత్రి సేవలు అందుబాటులో ఉన్నాయని, అన్ని విభాగాల్లో వైద్యులు అందుబాటులో ఉన్నారని వివరించారు. సమావేశంలో సొసైటీ సభ్యుడు కనుపర్తి రాజేష్, సీనియర్ డాక్టర్ వజ్ర కిరణ్, డీఈఈ శ్రీనివాసరావు నర్సింగ్ సూపరింటెండెంట్, హెడ్ నర్సులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షలో అంగన్వాడీల పౌష్టికాహారం ప్రత్యేక ఆకర్షణ

విశాలాంధ్ర -పెనుమంట్ర: జగనన్న ఆరోగ్య సురక్షలో అంగన్వాడి శిబిరాలు ప్రత్యేక ఆకర్షణ నిలుస్తున్నాయని రాజమండ్రి రూడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి అన్నారు. మండలంలోని జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది ఆధ్వర్యంలో అందరికీ పోషకాహార విలువల గూర్చి తెలియజేస్తున్నట్లు రాజమండ్రి రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలరెడ్డి కి తెలిపారు. గురువారం పొలమూరు గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను షర్మిలా రెడ్డి, మండల అధ్యక్షులు కర్రి వెంకట నారాయణ రెడ్డి (వాసు) పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు మరియు ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో రక్తహీనత, లోప పోషణ నివారణకు, పోషకాహార ప్రదర్శన చేస్తున్నట్లు సిబ్బంది ఆమెకు తెలిపారు.

ఘనంగా ప్రారంభమైన ఉపవాస ప్రార్థన కూడికలు

విశాలాంధ్ర -ఉండి : ఉండి సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో 23వ వార్షికోత్సవ ఉపవాస ప్రార్థన కూడికలు ఉండి మండలం చిన్నపుల్లేరు శివారు తల్లమ్మ చెరువు గ్రామంలోని చర్చిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాస్టర్ రమేష్ డి.వాక్యోపదేశం చేశారు. ప్రతి ఒక్కరూ ప్రార్థన శక్తి కలిగి ఉండాలని ప్రార్థనతోనే ప్రభువుని చేరవచ్చునని ప్రార్థన జీవితం లేని వ్యక్తి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రార్థనతోనే అన్ని సమస్యలకు పరిష్కారమని సూచించారు. అనంతరం సంఘ పెద్దలు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో పాస్టర్ రమేష్ ను ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో చినపుల్లేరు మాజీ సర్పంచ్ రంప సౌలు రాజు (పండు) సంఘ పెద్దలు సుధాకర్ ,దావీదు, అలెగ్జాండర్ తదితరులు సన్మానం చేసిన వారిలో ఉన్నారు. సంఘంలోని పిల్లలు చక్కని దేవుని పాటలతో ఉత్సాహ గానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు స్త్రీల సమాజం యూత్ వారు సండే స్కూల్ వారు పాల్గొన్నారు.

పట్టణంలో అమృత కలశ యాత్ర ర్యాలీ ప్రారంభం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : " ఢిల్లీలోశృతి వనంలో జరుగుతున్న నిర్మాణంలో భారతదేశంలో ఉన్న ప్రతి గ్రామం నుండి సేకరించిన మట్టిని కలశంలో కలిపి ఢిల్లీ పంపడం జరుగుతుందని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ గంజిమల దేవి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ గంజిమల రామారావు ఆధ్వర్యంలో ఎంపీడీవో బేబి శ్రీలక్ష్మి అధ్యక్షతన మట్టి కలశ యాత్ర ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గంజిమల దేవి మాట్లాడుతూ భారతదేశ పౌరుషత్వంతో భారతదేశంలో ప్రతి ఒక్కరూ తమ హక్కులను కలిగి ఉన్నారో , అదేవిధంగా ప్రతి గ్రామంలోని మన నేల, మన మట్టి, ఢిల్లీలో శృతి వనంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాడిగడప రామకృష్ణ, పిఏసిఎస్ సొసైటీ అధ్యక్షులు.మంతెన సోమరాజు, మండల సచివాలయాల కన్వీనర్ నూకల రాము, ఎంఈఓ జే. సురేష్ బాబు, సిడిపిఓ స్వర్ణకుమారి, అంగన్వాడి కేంద్రాల సూపర్వైజర్ సరస్వతి, టీచర్లు, సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

బాబుతో నేను

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : బాబుతో నేను కార్యక్రమాన్ని కొయ్యలగూడెం పట్టణంలో తెదేపా పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బొరగం శ్రీనివాస్ నిర్వహించారు. పట్టణంలో ఉన్న ప్రతి ఇంటింటికి వెళ్లి తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. చంద్రబాబు ప్రజా ఆశీస్సులతో త్వరలోనే బయటకు వస్తారని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

విశాలాంధ్ర-ఏలూరు: మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు తెలిపారు. రైల్వే స్టేషన్ పరిధిలో గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్ర మాన్ని గురువారం స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న శేఖర్ బాబు మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు ఒక్కసారి ధూమపానం, మద్యం సేవించడం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కృంగిపోతారని తెలిపారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను, యువతను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడులో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్‌లు కే.ప్రియాంక, డి. రజిత,వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ఛైర్మెన్ కే శ్రీకాంత్, జోనల్ సిబ్బంది, సెంటర్ ఇన్‌చార్జి పి. లక్ష్మణ రావు, సిబ్బంది ఎం. శ్రీలత, శిక్షణ పొందే విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయం ద్వారా జరిగే రిజిస్ట్రేషన్లు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-భీమవరం: సచివాలయం ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చిన రిజిస్ట్రేషన్లు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్ జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరులో సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై జిల్లా రిజిస్ట్రారు, సబ్ రిజిస్ట్రార్లుతో సమావేశాన్ని జిల్లా జాయింటు కలెక్టరు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్లు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడానికి సచివాలయాలు ద్వారా రిజిస్ట్రేషన్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి అమలు చేస్తున్నదన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఉండి మండలం పేదపుల్లేరు గ్రామ సచివాలయంలో ప్రవేశపెట్టినట్టు తెలిపారు. రెండో విడతలో జిల్లాలోని 17 గ్రామ సచివాలయాలను ఎంపిక చేసి రిజిస్ట్రేషన్లు ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రారు ఆర్.సత్యనారాయణ, సబ్ రిజిస్ట్రార్లు జి. శివయ్య, పి. వెంకటేశ్వర రావు, వెంకటేశ్వరరావు, ఎం.భూషణం, పి.రుక్మిణీ, తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర వరి వ్యవసాయానికి ముందస్తు ప్రణాళిక

విశాలాంధ్ర - పెనుమంట్ర: గోదావరి జిల్లాలో సుస్థిర వరి వ్యవసాయానికి ముందస్తు ప్రణాళిక శిక్షణ అవగాహన సదస్సు గురువారం మార్టేరులో నిర్వహించారు.ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం మారుటేరు లో గురువారం మార్టేరు వరి పరిశోధన సహా సంచాలకులు డాక్టర్ యమ్. భరత్ లక్ష్మి అధ్యక్షతన గోదావరి జిల్లాలో సుస్థిర వరి వ్యవసాయానికి ప్రణాళిక,శిక్షణ, అవగాహన సదస్సు నిర్వహించారు. 2023-2024 సంవత్సరాల్లో ఏ రకాలను సాగు చేసుకోవాలి, వాటికి వచ్చే తెగుళ్ల నివారణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలి, సాగునీరులో వచ్చే అవాంతరాలను ఏ విధంగా ఎదుర్కోవాలి, రసాయన ఎరువులను వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం ద్వారా ఏ విధమైన ఎరువులను సిద్ధం చేసుకోవాలో అదేవిధంగా రాబోయే తరాలకు భూమిని ఏ విధంగా ఆరోగ్యవంతంగా ఉంచాలో రైతులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు.పరిశోధన సంచాలకులు డాక్టర్ యమ్. భరత్ లక్ష్మి, వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి. శ్రీనివాసరావు, ఉండి కృషి విజ్ఞాన కేంద్రం పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎన్. మల్లికార్జునరావు, వరి పరిశోధనా శాస్త్రవేత్త డాక్టర్ మానుకొండ శ్రీనివాసరావు, వివిధ విభాగాల శాస్త్రవేత్తలు, రైతులు, పాలిటెక్నిక్ విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మొయ్యేరులో టీడీపీ దీక్షలు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం మొయ్యేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం 40వ రోజు రిలే నిరాహార దీక్షలు చేశారు. ఈ కార్యక్రమం గణపవరం మండల అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఈ దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు యాళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా ప్రతి గ్రామంలోనూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉనమట్ల సునీత, మాజీ ఎంపీపీ భీమవరపు లక్ష్మి, మాజీ సర్పంచ్ ఇంటూరి చంద్రమోహన్, కానుమిల్లి వెంకటేశ్వరరావు (చంటి), వీరవల్లి ఏసు, పులిదిండి శ్రీనివాస్, బలుసు శ్రీనివాస్,పెద్ద ఎత్తున మహిళలు తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, పార్టీకి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర -ఉంగుటూరు : రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీకి అవకాశం ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఉంగుటూరు నియోజవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు అన్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా గురువారం ఉంగుటూరు గ్రామంలో మూడవరోజు పర్యటించారు. ధర్మరాజుకు అడుగడుగున మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ధర్మరాజు ఇంటింటికి వెళ్ళి జనసేన పార్టీ సిద్ధాంతాల్ని,పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు వివరించారు. స్థానికంగా గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పంచాయితీ వ్యవస్థను నిర్వీర్యం చేసి పల్లెలను అభివృద్ధికి దూరం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు దాటిపోయినా ఏ మాత్రం అభివృద్ధి చెయ్యలేదని,రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు అని మండిపడ్డారు.ఈ ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు పాల్పడుతుందని తెలిపారు.గ్రామంలో పెద్దలు,మహిళలు, యువత ధర్మరాజు కి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండలం జనసేనపార్టీ అధ్యక్షులు పంది రాంబాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి గంగుమోలు చిన రత్తయ్య,సూరత్తుల అయ్యప్ప,అంబటి మాధవి, గొల్ల వినోద్, పాలూరి దుర్గా ప్రసాద్,ఇంటి మంగ రాజు, సుంకర భాను ప్రకాష్, చింతలపూడి భాస్కర్, రాకేష్, కర్రి మురళీ కృష్ణ, కరోతు భాస్కర్, చరణ్, కుర్బు దుర్గా ప్రసాద్, షేక్ సమీర్, కుసాల రాంబాబు, మైలవరపు సురేంద్ర, వేజ్జు బాబు నాయుడు,ఇల్లిందల సురేష్, కొండూరి చంద్ర శేఖర్, గౌతు వెంకన్న,హరీష్ మరియు గ్రామ జనసైనికులు,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతులతో చండీ హెూమం

విశాలాంధ్ర - అనపర్తి : దేవీ నవరాత్రులు పురస్కరించుకొని స్థానిక వీరుళ్ళమ్మ గుడి సమీపంలో పీఠం వద్ద అర్చకులు అత్తిలి శివశర్మ, కుమారులు ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన చండీ హెూమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని హెూమం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెూమ కార్యక్రమంలో మేడపాటి వెంకట రమణారెడ్డి, సత్తి రామారెడ్డి, మేడపాటి రామకృష్ణారెడ్డి, మేడపాటి శివశంకర్ రెడ్డి, కర్రి సత్యనారాయణ రెడ్డి (మిలట్రీ రెడ్డి), కర్రి వెంకటరెడ్డి (పులి), కర్రి శ్రీనివాసరెడ్డి, మేడపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఈదుపుగంటి మనికంఠ, ఈదుపుగంటి మహేష్, కిరణ్, ఓం శక్తి సత్సంగం సభ్యులు, త్రిశక్తి పీఠం భవానీలు పాల్గొన్నారు.

గద్దెలో అమ్మవారిని దర్శించుకున్న జ్యోతుల

విశాలాంధ్ర - గోకవరం: గోకవరంలో శ్రీ వీరభద్రుడు గద్దె లో వెలసి ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి మహెూత్సవాలు అత్యంత వైభవంగా జరుగు తున్నాయి. అమ్మవారు ఐదో రోజు మహిళా సంఘం సభ్యుల చేత గాజుల అలంకారంతో దర్శనమిచ్చారు. గోకవరంలో ఇప్పటికే పలు ఆలయాల అభివృద్ధికి సహకరిస్తూ హిందూ ధర్మాన్ని రక్షించడం కోసం తమ వంతు కృషి చేస్తున్న హైదరాబాద్ వాస్తవ్యులు కంబాల శ్రీనివాసరావు దంపతులు గద్దెలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు దంపతులకు ఆలయ అర్చకులు రఘురాం శర్మ ప్రవీణ్ శర్మలు వేద ఆశీర్వచనం అందించి దీవించారు.

అమ్మవారికి బోనాలు సమర్పణ

విశాలాంధ్ర - సీతానగరం: దసరా నవరాత్రులలో మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. మండలంలో సీతానగరం గ్రామంలో గల వెలంపేటలో వెలసిన కనక దుర్గమ్మ అమ్మ వారికి రంగ రంగ వైభవంగా దసరా నవరాత్రులు జరుపుతున్నారు. గురువారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా సుమారు మూడు వందల మంది చిన పెద్ద తేడా లేకుండా మహిళలు బాజా భజంత్రీలతో బోనాలను తలను పెట్టీ భక్తి శ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి తెలంగాణ తరహాలో బోనాలను వేద పండితుల మంత్రాలతో శాస్త్రోతంగా అమ్మవారికి బోనాలను సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారు అని అందుకే ప్రతీ సంవత్సరం ఘనంగా దసరా ఉత్సవాలు చేస్తున్నామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, భవానీలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

8వ రోజుకు చేరిన టిడిపి హెూమం

విశాలాంధ్ర - జగ్గంపేట : టిడిపి అధినేత చంద్రబాబు ఆరోగ్యంగా జైలు నుండి బయటికి రావాలని టిడిపి ఆధ్వర్యంలో జగ్గంపేటలో నిర్వహిస్తున్న నవగ్రహ శాంతి హెూమం 8వ రోజుకు చేరుకుంది. పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ దంపతులచే చేపట్టిన తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హెూమంలో గురువారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మానేపల్లి సాయి దంపతులు హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, జ్యోతుల నెహ్రూ పాల్గొని ఆ దంపతులను ఆశీర్వదించారు. మండలంలోని రామవరంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బాబూ ష్యురిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, టిడిపి మండల అధ్యక్షులు మారిశెట్టి భద్రంలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. క్లస్టర్ ఇన్‌చార్జి బస్వా చినబాబు, రథయాత్ర కమిటీ సభ్యులు దాపర్తి సీతారామయ్యలు మహాశక్తి మహిళలతో కలిసి ఇంటింటికీ తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు.

యువతరానికి తోట పృథ్వీ మార్గదర్శకం

విశాలాంధ్ర - మండపేట : యువతరానికి వైఎస్సార్సీపీ యువనేత తోట పృథ్వీరాజ్ మార్గదర్శకమని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. గురువారం తోట పృథ్వీ జన్మదినం సందర్భంగా స్థానిక విజయలక్ష్మి నగర్లో పట్టణ వైసీపీ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లండన్‌లో ఉన్నత విద్యను అభ్యసించి తండ్రి బాటలో నడుస్తూ ప్రజలకు గత మూడేళ్లుగా సేవలు అందిస్తున్న తోట పృథ్వీలో తాను చిత్తశుద్ధి, మంచి కమ్యూనికేషన్ చురుకుగా ఓపికగా కార్యకర్తల సమస్యలు వినడం వంటివి గత మూడేళ్లుగా గమనించానని అన్నారు. పార్టీ కార్యాలయంలో వైసీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో భారీ కేక్‌ను అభిమానుల కోలాహలం మధ్య తోట పృథ్వీ కట్ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయం మీటింగ్ హాలులో నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం నిరుపేదలకు అన్నదానం చేశారు.

పవర్‌గ్రిడ్ ఆధ్వర్యంలో అవగాహన వారోత్సవాలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెంలోని పవర్‌గ్రిడ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా పిఐడిపిఐ ప్రజా సంబంధిత హక్కుల ప్రకటన, ప్రజావేగుల రక్షణ తీర్మానం పై విద్యార్థులలో అవగాహన కల్పించడానికి సూరంపాలెంలోని ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో పిఐడిపిఐపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి ప్రిన్సిపాల్ కె. సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతిని అరికట్టడానికి ఫిర్యాదు దారుని రక్షణ కోసం రూపొందించిన పిఐడిపిఐ తీర్మానం గురించి వివరించారు. పవర్‌గ్రిడ్ డిజిఎం జి.సత్యవర్ధన్ మాట్లాడుతూ విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా సూరంపాలెం దగ్గరలో ఉన్న కళాశాలలో వివిధ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈపోటీలలో గెలుపొందిన వారికి డిజిఎం బి సత్యవర్ధన్ చేతులమీదుగా బహుమతి ప్రధానం జరిగింది. సహకరించిన ప్రగతి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పవర్‌గ్రిడ్ ప్రతినిధులు ఎహెచ్‌వి కుమార్, ఎఎస్ఎన్ మూర్తి, కోటేశ్వరరావు, ప్రగతి కళాశాల నుండి సతీష్, అరుణ పాల్గొన్నారు.

వడ్లూరులో రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని వడ్లూరులో గడప గడపకు మన ప్రభుత్వం రెండవ రోజు నిర్వహించిన కార్యక్రమంలో నిడదవోలు శాసన సభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటింటికి తిరిగి, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఉన్నతమైన జీవితాన్ని అందించడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి నందిగం భాస్కర రామయ్య, గ్రామ సర్పంచ్ రఘు మండ తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌పై అభిమానాన్ని చాటుకున్న ప్రజాప్రతినిధి

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గం మద్దూరు గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్ వీరాభిమాని, మద్దూరు జనసేన పార్టీ ఎంపీటీసీ నాగరాజు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం తన వీపుపై అతిపెద్ద ప్రతిమను నాలుగున్నర గంటలు వెచ్చించి పచ్చబొట్టు పొడిపించుకున్నారు. పార్టీ తరపున ప్రజా ప్రతినిధిగా గెలిచిన ఒక ఎంపీటీసీ ఇలా తన అభిమానాన్ని చాటుకోవడాన్ని పలువురు అభినందించారు.

దసరా ఉత్సవాల్లో మ్యాజిక్ షో

విశాలాంధ్ర- పెరవలి : దసరా ఉత్సవాల సందర్భంగా ఖండవల్లి జాతీయ రహదారి పక్కన విచ్చేసి ఉన్న కనకదుర్గమ్మ తల్లి ఆలయం వద్ద బుధవారం రాత్రి బుల్లితెర ఆర్టిస్ట్ మిమిక్రీ నాని , మ్యాజిక్ షోలు వెంట్రులాలిజం చిన్నారులను ఆకట్టుకున్నాయి. కాలక్షేపం కోసం ఇటువంటి ప్రోగ్రాలు పెట్టడం మరుగును పడిపోతున్న కళాకారులను ప్రోత్సాహించడం మంచి పరిణామమని పలువులు ఆలయ కమిటీ వారిని అభినందించారు. తణుకుకు చెందిన మిమిక్రీ కళాకారుడు నాని శ్రీదేవి డ్రామా కంపెనీ, పటాస్ ,ఢీ షోలకు రైటర్ గాను, ఆర్టిస్ట్ గాను చేశారు.

ఎరువుల డీలర్లు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-మండవల్లి: ఎరువుల డీలర్లు నిబంధనలు పాటించాలని వ్యవసాయాధికారిణి షేక్ జరీనా అన్నారు. లోకుమూడి, లింగాల గ్రామాల్లోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఏవో గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా డీలర్లకు పలు ఆదేశాలను ఇచ్చారు. ఎరువులు, పురుగుమందుల విక్రయాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎరువులు షాపుల్లో స్టాకు బోర్డులు ప్రదర్శించాలని గడువు లోపుగా లైసెన్సులను రెన్యూవల్ చేసుకోవాలని ఎంఆర్పి ధరలకే విక్రయాలు జరపాలని ఈ-పాస్ ద్వారానే అమ్మకాలు సాగించాలని డీలర్లకు సూచించారు. నిబంధనలు పాటించని డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో హెచ్చరించారు.

చిన్నంపేటలో రెండో రోజు బాబుతో నేను

విశాలాంధ్ర - చాట్రాయి : చిన్నంపేటలో రెండో రోజు బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం సాయంత్రం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు అత్తులూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెదేపా గ్రామ కమిటీ బాబుతో నేను కార్యక్రమాన్ని రెండో రోజు కొనసాగించారు. ఈ కార్యక్రమానికి నూజివీడు నియోజకవర్గ ఇన్చార్జి ముద్రగడ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశం లోనే ప్రత్యేకమైన గుర్తింపు కలిగిన తెదేపా అధినేత చంద్రబాబును అప్రజా స్వామికంగా అరెస్టు చేసి మానసికమైన హింసకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలందరూ చంద్రబాబుకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మరిడి వెంకటేశ్వరరావు, పలగాని దుర్గారావు, సీనియర్ నాయకులు చాగంటి బుచ్చిబాబు, మందలపు జగదీష్, చీకటి చెన్నారావు, చిన్నంపేట గ్రామ నాయకులు చిన్నం పుల్లయ్య, కందుకూరి అప్పారావు, బాజీ సత్తార్ దండూ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో పెండింగ్ రుణాలు మంజూరు చేయండి

బ్యాంకర్లతో కమిషనర్ నాగనరసింహారావు

విశాలాంధ్ర - కాకినాడ : టిడ్కో ఇళ్ళకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రుణాలను వెంటనే మంజూరు చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు బ్యాంకర్లను కోరారు. గురువారం సాయంత్రం తన ఛాంబర్‌లో బ్యాంకర్లు, నగరపాలక సంస్థ అధికారులు, మెప్మా సిబ్బంది, సీవోలతో టిడ్కో ఇళ్ళ ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తొలివిడత 1152 టిడ్కో ఇళ్ళకు గాను ఇంకా 144 ఇళ్ళకు 25 శాతం రుణాలు మంజూరు కావలసి ఉందన్నారు. ఆయా బ్యాంకర్లు దీనిపై చొరవ తీసుకుని నూరుశాతం రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు మెప్మా సిబ్బంది ప్రత్యేక పర్యవేక్షణ చేసి ఈ నెల 25వ తేదీలోపుగా రుణ ప్రక్రియ పూర్తి అయ్యేలా చూడాలని, సాంకేతిక పరమైన ఇబ్బందులు ఏమైనా ఉంటే సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అలాగే టిడ్కో ద్వారా పెండింగ్‌లో ఉన్న 304 మంది లబ్ధిదారులకు సంబంధించిన మార్టిగేజ్ ప్రక్రియను కూడా వేగంగా పూర్తిచేయాలని సూచించారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్‌మేనేజర్ ప్రసాద్, మెప్మా ఏవో శివప్రసాద్, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వెంకట్రాజు, ఆయా బ్యాంకర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

లితీష్ వర్ధన్‌ను అభినందించిన ఎంఈఓ

విశాలాంధ్ర - మామిడికుదురు: మామిడికుదురు మండలం మామిడికుదురు గ్రామానికి చెందిన నయినాల లితీష్ వర్ధన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల విద్యార్థులకు అవగాహన వచ్చేలా ప్రాజెక్ట్‌ను తయారుచేసాడు. మామిడికుదురు మండల ఎంఈఓ మోకా వెంకన్న బాబు గురువారం ఈ ప్రాజెక్ట్‌ను పరిశీలించి లితీష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వాల యొక్క పాలసీ విధానాలను ప్రాజెక్ట్ రికార్డు రూపంలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఎంతో చక్కగా వివరించాడని అన్నారు. అనంతరం లితీష్ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి క యోజన, నిరుద్యోగులకు సబ్సిడీ తో రుణాలతో అందజేసే పిఎమ్ఈజిపి లాంటి పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, అమ్మ ఒడి, జగనన్న ఆరోగ్య సురక్ష లాంటి పథకాల గురించి కూడా ప్రాజెక్ట్‌లో పొందు పరచినట్టు తెలిపాడు. నితీష్ ఆసక్తికి అభినందనలు తెలుపుతూ స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

తీపర్రులో అమృత కలశ యాత్ర

విశాలాంధ్ర- పెరవలి : పెరవలి మండలం తీపర్రు గ్రామంలో మేర మట్టి మేర దేశ్ కార్యక్రమంలో అమృత కలశ యాత్ర కార్యక్రమాన్ని స్థానిక శాసన సభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల నుండి మట్టి బియ్యం కలపి ఒక కలశంలో వేసి వాటిని మండల స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కలశములు ఈనెల 29 వ తేదీ నాటికి డిల్లీ తీసుకొని వెళ్లనున్నట్టు యంయల్ఏ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కార్చెర్ల సీతారామ ప్రసాద్, వీరమల్లు సత్యనారాయణ,కుందుల భూపతిరావు గండేపల్లి రామకృష్ణ, కేతా త్రిమూర్తులు, ఎంపిడిఓ డి.దామోదరరావు, గ్రామ స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.